తల్లి హృదయమే మూగది. కదిపితే, అందులో విషాదమే యెక్కువగా కనిపిస్తుంది. అందుకు తోడు 'మూగతల్లి' కూడా అయితే...?

దండ మీద చురుక్కుమంది. అబ్బా అనుకుంటూ మగతలో నుంచి కళ్ళు విప్పిచూశాను. చేతిలో సిరెంజితో నిలబడ్డ డాక్టర్ మామయ్య నా మొహంలోకి పరిశీలనగా చూస్తున్నారు. "తెలివొచ్చిందా మధూ? యూ ఆర్ ఆల్ రైట్! ఇక నీకేం భయంలేదు' అన్నారు.

# మూగతల్లి



మాన్యం అమృతలక్ష్మి కుమారి

''అసలు నాకేమయింది అంకుల్?'' అయోమయంగా చూస్తూ అడిగేను నా కంఠస్వరం నాకే కొత్తగా చాలా మందంగా, నాకే విన్పించనట్టుగా వుంది. ఒంట్లో చెప్పలేనంత నీరసం. తల అసలు కదపలేనట్టుగా, తల మీద పెద్ద బండరాయి పెట్టినట్టుగావుంది.

కళ్ళు మూసుకుని మౌనంగా ఒత్తిగిల్లి పడుకున్నాను. నా హృదయం డాక్టర్ మామయ్య చెప్పిన ఆ పోయిన శుక్రవారం జరిగిన సంఘటనని గుర్తు చేసుకోడానికి ఆరాటపడసాగింది.

హార్లిక్స్ తీసుకుని ఆయమ్మ వచ్చింది. నా భుజాలచుట్టూ చేయి పోనిచ్చి నన్ను మెల్లగా లేవనెత్తి దిండు కానించి కూర్చోబెట్టి నాచేత హార్లిక్స్ తాగించింది. నా పెదవులు కొంగుతో తుడిచి కప్పు తీసుకుని వెళ్ళిపోబోయింది.

"ఆయమ్మా! పోయిన శుక్రవారం అంటే నాకు జ్వరమొచ్చిన మొదటి రోజు ఏం జరిగింది?" కుతూహలంగా ప్రశ్నించేను.

"ఆ దిక్కుమాలిన రోజు సంగతి ఎందుకమ్మా? నువ్వు మళ్ళీ ఈ లోకంలో పడ్డావు అంతే చాలు. లేకపోతే నీ మీదే పంచప్రాణాలు పెట్టుకుని జీవిస్తున్న మీ నాన్నగారు ఏమయిపోయేవారో! ఆయనకి నువ్వు తప్ప ఈ ప్రపంచంలో ఇంకెవరున్నారమ్మా? ఆ దేవుడు మీ అమ్మను తీసుకుపోయి నీకూ, ఆయనకీ కూడా ఎంతో అన్యాయం చేశాడు. నువ్వు కూడా లేకపోతే ఇంకాయనకు జీవితంలో ఏ ఆశ ఉంది తల్లీ!"

చెబుతున్న ఆయమ్మ కనులనిండా అంతులేని కరుణా, సానుభూతీ వర్షిస్తున్నాయి. నాకు మాత్రం ఆ జరిగిన సంఘటనని తెలుసుకోవాలన్న ఆరాటంలో ఆమె చెప్పే మాటలు మహా విసుగ్గా అన్పిస్తున్నాయి.

చివరికి చెప్పింది: "చెప్పడానికి ఏముందమ్మా? చిన్నప్పటినుండీ నిన్ను మీ నాన్నగారు ఏ కష్టం తెలియకుండా చాలా

డా॥ పి. వి. కె. రావ్. B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్ర స్కలనము లకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్
టి. వి. రోడ్, తెనాలి, ఫోన్ : 700, 1010.

SUVARNA

శుభవార్త

డాక్టర్లకు సాధ్యముకాక వదిలి వేయబడిన అన్ని వ్యాధు లకు చికిత్స చేయబడును. లావుపాటివారు సన్నగను, బల హీనులను బలవంతులుగను చేయబడుదురు. మధుమేహము, రక్తపుపోటు, కుష్ఠు, బొల్లి, క్యాన్సరు సంతానంలేని వారు కూడా శ్రీ యోగిగారి కాయ కల్ప చికిత్సవలన సంపూర్ణ ఫలితము పొందగలరు. ఈ చికిత్స వలన దేహము లోని అన్నివ్యాధులు తొలగి పోవుటయేగాక నూతన యవ్వ నము కలుగును. వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రు. 4-00లు యం.ఓ. పంప వలయును.

మేనేజర్,
శ్రీ యోగాశ్రమ్,
పెదవాల్తేరు P.O.,
విశాఖపట్టణము-17.

అపురూపంగా పెంచేరు. అందుకే నీ మనసు అతి సున్నితమయిపోయి దేనికీ తట్టుకో లేకుండా తయారయింది. ఆ రోజు ఆ వెర్రి పీనుగు కారుక్రిందపడి చావడం నువ్వు కళ్ళారా చూశావు. అంతే. కెవ్వున అరుస్తూ పడిపోయావు. ఆ షాకు నుండి యిప్పటిదాకా తేరుకోలేక పోయావు. రోజుకి అలాంటి యాక్సిడెంట్లు వేలకివేలు జరుగుతూనే వుంటాయమ్మా! అందులో వింతేముంది. ఆ వెట్టిముండేమయినా విలు వైందా ఏమిటి? నీతిమాలిన ముండ. దాని కోసం నువ్విలా అయిపోవడం ఏం బాగుం దమ్మా! నిన్ను కన్న తండ్రి నీకోసం ఎంత అలమటించిపోతున్నాడో, ఎంత తల్లడిల్లిపోతున్నాడో కాస్త ఆలోచిం చమ్మా...." చెప్పుకుపోతోంది ఆయమ్మ.

"ఆయమ్మా! ఇక ఆగు." గట్టిగా విన లేనట్లుగా అరిచేను. నా మనసుకి పట్టిన మరుపు మబ్బులు విడిపోయాయి. అదృ శ్యంగా ఉన్న దృశ్యం నా మనోఫలకం మీద ప్రదర్శించబడుతోంది. నా బుర్ర గిర్రున తిరిగిపోతోంది. తలలో హోరు ప్రారంభమయింది.

నన్ను నేను కుదుటపరచుకునే లోపున ఆయమ్మ లోపలికి వెళ్ళిపోయింది. నాలో సముద్ర మథనం ప్రారంభమయింది. ఎన్నెన్నో ఆలోచనలు. దరీ అంతూ తెలి యని అర్థంలేని పిచ్చి పిచ్చి ఆలోచనలు. ఈ ప్రపంచమంతా కృత్రిమత్వంతో నిండిపోయినట్టు స్వార్థంతో కప్పిపోయి నట్టు కనిపిస్తూంది.

"ఆయమ్మా!" నాకు తెలియని దేన్నో వెతకాలన్నట్లు ఆయమ్మనుండి తెలుసు కోవాలన్నట్టు పిలిచేను.

ఆయమ్మ వచ్చి నా ఎదురుగా నిలు చుంది. ఆమె మొహంలోకి పరీక్షగా చూశాను. ఇంత క్రితం కరుణతో నిండి పోయినట్టున్న ఆమె కళ్ళలో ఇప్పుడు నాకు అంతులేని క్రౌర్యత్వం, నటన కన్పించ సాగింది.

"ఆయమ్మా! నా మీద నాన్నగారికి నిజంగా అంత ప్రేముందా?" నా ప్రశ్న నాకే వెగటుగా, వికృతంగా అన్పించింది. ఆయమ్మ కాస్త కలవరపడింది.

"ఎంత మాటన్నావు తల్లీ! ఈ మాట ఆయన వింటే ఎంత బాధ అనుభవిస్తారో తెలుసా? నువ్వుగాక ఆయనకి ఇక జీవిత మేముందమ్మా? కేవలం నీ కోసమేగా ఆయన మళ్ళీ పెళ్ళి చేసుకోకుండా బ్రహ్మ చారిగా మిగిలిపోయారు."

"ఆయమ్మా! అవన్నీ నాకు తెలుసు. నాలాంటి యింకో బిడ్డవుంటే నాన్నగారు ఆ బిడ్డనికూడా నన్ను ప్రేమించినట్టే ప్రేమించే వారంటావా?"

"అయ్యో అదేం మాట తల్లీ! ఈ రోజే మిటో చాలా వింతగా మాట్లాడుతున్నావు? నువ్వుగాక యింకో బిడ్డ యింకెవ రున్నా రమ్మా ఆయనకి? వుంటే తలిదండ్రులు తమ బిడ్డల నందరినీ సమానంగానే ప్రేమిస్తారమ్మా! ఒకరి నెక్కువుగా, ఒకరిని తక్కువుగా ఎలా ప్రేమించ గలరు?"

ఆయమ్మ ఇంకా ఏదో చెబుతూనే వుంది. నాలో ఏదో ఆవేశం కట్టలు తెగి ప్రవహిస్తూంది. "నో! నో! ఆయమ్మా! ఇదివరకు నేనూ ఇలాగే అనుకునేదాన్ని. ఏ ప్రేమలో కృత్రిమత్వం, నటన ఉన్నా తల్లి దండ్రుల ప్రేమలో ఉండదని. అది చాలా సహజమైన ప్రేమనీ అనుకునే దాన్ని. ఇపుడు నేను అది నమ్మను ఆయమ్మా! అసలు ప్రేమనేదానికే అర్థం లేదు...." ఆవేశంగా అరుస్తున్నాను.

ఆయమ్మ నా ధోరణికి వణకసాగింది. "మధుబాలా! ఏమయిందమ్మా? ఏమిటీ ధోరణి. నాకేదో భయంగా ఉంది. ఉండు డాక్టర్‌కి ఫోన్ చేస్తాను." కంగారుగా అక్కడనుంచి వెళ్ళిపోయింది.

ఔను నా ధోరణి నాకే పిచ్చిపిచ్చిగా వుంది. వీళ్ళెవ్వరూ దయా స్వరూపులు కారు వీళ్ళకి ప్రేమనే దానికి అర్థం. దాని విలువ నిజంగా తెలియవు. తెలిసుంటే పసిపాపలాంటి గంగని. దాని జీవితానికంత టికీ మిగిలిన ఒకే ఒక ఆనందాన్ని అంత నిర్దాక్షిణ్యంగా నాశనంచేసి వుండరు. దాన్ని ప్రేమించలేని వీళ్ళు ప్రేమ స్వరూపు లనడం చాలా దారుణం, హాస్యాస్పదం. వ్యక్తిగతంగాగాని, సంఘపరంగాగాని ఎలాంటి హానీ తలపెట్టలేని గంగకి అంత అపకారం చేయగలిగారంటే వీళ్ళు నిజంగా రాక్షసులు. 'గంగా, గంగా! ఎక్కడున్నావు గంగా! నువ్వు ప్రపంచంలో నమ్మిన ఒకే ఒక వ్యక్తిని నేను. నేను నిన్నె విధంగానూ ఆదుకోలేకపోయాను. నిన్ను, నీ మూగ ఆనందాన్ని రక్షించలేక పోయాను. నన్ను క్షమించు గంగా! నన్ను క్షమించు. నా హృదయం బాధతో మెలితిరిగిపోతూ ఆక్రోశిస్తూంది. హృద యంలో అగ్ని పర్వతాలు బ్రద్దలయి పోతున్నాయి. ఆ అగ్ని పర్వతాల్లో శాంతి దేవతలా గంగ ప్రత్యక్షమైంది. ఇంత ఆవేశాన్ని, బాధనీ తట్టుకునే శక్తిలేని నా మనసుని తన చల్లని జ్ఞాపకాల్లోకి లాక్కు పోయింది. నిస్సత్తువుగా దిండుమీద వాలి పోయాను.

* * *

అప్పుడు నేను హైస్కూల్లో నైన్త్‌క్లాస్

చదువుతున్న రోజులవి. ఆ రోజు స్కూల్ టైమ్ అయిపోయిన తరువాత మా క్లాస్ మేట్స్‌తో కలసి త్రోబాల్ ఆడుతున్నాను. అవతలపార్టీ అమ్మాయి నెట్‌కి చాలా మీదుగా బలంగా విసిరింది బంతిని. అందుకోడానికి చాలా మంది అమ్మాయిల తోపాటు నేనూ పైకెగిరాను. కానీ అది నా చేతులకి అందకుండా చాలా దూరంగా వెళ్ళిపోయి చెట్లమధ్య పడింది. నేను ఉక్రోషంగా వెనుదిరిగి చూశాను. పరిగెడుతున్న బంతితోపాటు చెట్ల మధ్యకి పరిగెడుతూ, చివరికిదాన్ని చేజిక్కించుకుని పరుగు పరుగున అమితోత్సాహంగా మా దగ్గరకి వచ్చింది ఒకమ్మాయి.

నేనేమయినా అంటానేమోనని భయపడుతున్న దానిలా బెదురుగా చూస్తూ నా చేతి కందివ్వబోయింది. నేనా అమ్మాయి వంక రెప్పవాల్చకుండా చూశాను. ఆ అమ్మాయికి దాదాపు మా వయసే వుంటుంది. తైల సంస్కారం లేని చింపిరిజుట్టు, మాసిపోయిన లంగా, చిరుగులు పట్టిన ఓణీ. నల్లగా జిడ్డోడుతున్నట్టున్న దేహం చూడగానే కాస్త వెగటు పుట్టిస్తుంది. కానీ బెదురు చూపులు చూసే ఆమె విశాలమైన కన్నులు నల్లగా, నిర్మలంగా చాలా అందంగా మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేట్టుగా వున్నాయి. ఆమె కాస్త శుభ్రంగా వుంటే చూడ్డానికి యింపుగానే వుంటుందేమో ననిపించింది నాకు. నేనామెని వింతగా చూడ్డం గమనించి నా పక్కనున్న సరళ అంది. "దీన్నేం చూస్తావు. పదవే ఆడుకుందాం...." ఆ పిల చేతిలోని బంతిని విసురుగా లాక్కుంటూ "నీకు యిలా బంతిని ముట్టుకోవద్దని యెన్నిసార్లు చెప్పాలి. ఛీఛీ! నీ మురికంతా దీని కంటించినట్టున్నావు. పోపో" ఛీదరించింది.

ఆ అమ్మాయిలో ఉత్సాహమంతా ఉఫ్ఫున ఊదినట్టు ఎగిరిపోయింది. మొహం ముడుచుకుంటూ నిరుత్సాహంగా అక్కడినుండి వెళ్ళిపోయి దూరంగావున్న చెట్టు మొగట కూర్చుంది. ఆ అమ్మాయి ఎవరో తెలుసుకోవాలన్న కుతూహలం వున్నా ఆట సందడిలో దాన్ని పక్కన పెట్టి ఆటలో మునిగిపోయాను

ఆట ముగించి ఇంటికి వెళ్ళిపోవడానికి ఉద్యుక్తమవుతూ యధాలాపంగా అటుకేసి చూశాను. ఆ అమ్మాయి ఇంకా అక్కడే కూర్చుని మా కేసే ఉత్కంఠగా చూస్తోంది.

"ఆ అమ్మాయి ఎవరే? నేనిదివరకు చూడలేదు" పక్కనున్న సరళ నడిగేను.

"నువ్వీ రెండు రోజులూ స్కూలుకి


## కావలెను

ఇంగ్లీషు నుండి తెలుగులోకి చక్కగా అనువాదం చేయగల్గి, మాస పత్రికను పూర్తి బాధ్యతతో నిర్వహించగల్గిన నిజాయితీ పరుడు కావలెను. హేతువాద, నాస్తిక సాహిత్యంతో పరిచయం వుంటే మరీ మంచిది. జీతం సంతృప్తికరంగా వుండగలదు. వెంటనే వ్రాయండి.

**చార్వాక (హేతువాద మాస పత్రిక)**

**22, స్టేట్‌బ్యాంకు కాలనీ నెం.1. విజయవాడ-10.**

## "వనితా జ్యోతి" చదవండి!

## తోషిబా నేషనల్ ట్రాన్సిస్టర్ (ఎగుమతి రకం)




4 బ్యాండ్ ఆల్ వరల్డ్ ఎ సి / బ్యాటరీ

తయారీ ధర రు. 185/—లకే ఇప్పుడు లభించును. (లెదర్ కేసు, ప్యాకింగ్ పోస్టేజి, అమ్మకం పన్నుమరియు ఒక ఆకర్షణీయమైన బహుమతి, రెండు సంవత్సరాల గ్యారంటీతో) వి.పి. పార్శిల్ ద్వారా గ్రామాలు లేదా పట్టణాలలో భారత దేశంలో ఎక్కడైనా మీ ఇంటివద్ద పొంద వచ్చును మీ పూర్తి చిరునామాతో ఇంగ్లీషులో మాకు వ్రాయండి.

MAHARAJA ELECTRONICS REGD (AJW)
Dindarpura, MORADABAD-244 001 (U.P)

Sulekha, ME:80

FOR A BRIGHT CAREER

**Radio - TV - Tape Recorder**
(evening) 6 months


**Refrigeration-Air Conditioning**
(full time) 3 1/2 months

**Electrician / Wiremen.**
(full time) 4 months

Suitable for matriculate or non-matriculate with good English.
Become economically independent by learning a technical trade like many others who made their way through Datamatics way.

HOSTEL ACCOMMODATION AVAILABLE
All Courses commence from 11 July

dc **Datamatics corporation**
Liberty Buildings, Bashirbagh, Hyderabad.



రాలేదుగా! అందుకే నీకు తెలియలేదు. మన క్లాస్‌లకి మంచినీళ్లు పోసే తాయారు లేదూ? అది ఊరెళుతూ ఈ వారంరోజులూ మనకి మంచినీళ్ళు పోసేందుకు దీన్ని ఇక్కడ ఉంచిపోయింది. దీని పేరు గంగట. దీనికి మాటలు రావు. వెర్రిది. ఇదికూడా పెద్ద ఆదేదానిలా మనం ఏ ఆటలాడుకున్నా గుడ్లగూబలా చూస్తుంది." కూర్చున్న గంగకేసి ఏహ్యంగాచూస్తూ వివరించింది సరళ.

కానీ నాకు గంగని చూస్తే అసహ్యం వెయ్యలేదు. అయ్యో పాపం అనిపించింది.

ఆ మర్నాడు నేను మామూలుగా స్కూలుకి వెళ్ళేను. అమ్మాయిలందరూ ఒకచోట గుంపుగా చేరి విరగబడి నవ్వుతున్నారు. ఇంకా స్కూలు బెల్ కాలేదు. ఏమిటోనని నేనూ వాళ్ళదగ్గరకి వెళ్ళేను. వాళ్ళమధ్యలో గంగ ఏడుపూ, నవ్వూ కాని ప్రాణసంకట పరిస్థితిలో వుంది. అమ్మాయిలు దాని జడ పట్టుకుని లాగి, పైట కొంగు పట్టుకుని లాగి, అది అపురూపంగా చూసుకుంటున్నదాని ఒకే ఒక మాసికలు లంగా కున్న చిరుగుల్లో వేళ్ళు పెట్టి దాన్ని పేలికలు చేస్తూ అది అటూ ఇటూ పరుగులు పెడుతుంటే సినిమా డ్యూయట్లు పాడుతూ, దానిమీద విసుర్లు వేస్తూ విరగబడి నవ్వుతున్నారు.

"ఏమిట్రా అది? ఆ అమ్మాయినెందుకలా వేపుకుతింటున్నారు?" కాస్త కోపంగా అడిగేను.

"హాయ్ మధుబాలా! రావోయ్‌రా! మనకి స్కూల్ టైమ్ అయ్యేదాకా మంచి వినోద కాలక్షేపం."

"ఇదేదో బ్రహ్మభాష మాటాడుతుంది చూడవోయ్! చూడు దాని సైగలూ అదీ భరతనాట్యం చేస్తున్నట్లు లేదూ."

అమ్మాయిలు వాళ్ళనోటికి వచ్చినట్టు తలోక మాటా మాట్లాడుతున్నారు. గంగ నా వంక దీనంగా చూడసాగింది. నాకు దానిమీద అనుకోకుండా జాలి కలిగినట్టే దానికి నామీద గురి కుదిరినట్టుంది. తనను వాళ్ళ బారినుండి రక్షింపమన్నట్టు చూస్తూ చేతులు జోడించింది. నేను గబగబా దాని దగ్గరికి వెళ్ళేను.

అది కీచుగొంతుతో ఏదో వికృతంగా అరిచింది. జాకెట్టు వంకా, చిరుగుల ఓణీ వంకా చెయ్యిపెట్టి చూపిస్తూ దండం పెట్టింది. జాకెట్టు, ఓణీ అడుక్కుంటూంటే వీళ్ళు తననిలా అల్లరి చేస్తున్నారు అని దానిసైగల ద్వారా అర్థం చేసుకున్నాను నేను.

నాకు యెక్కడ లేని కోపం వచ్చింది. "ఛీ! తోటి ఆడపిల్ల అనే జాలిలేకుండా నిన్నిలా అల్లరిపెట్టి గుడ్డలు చింపి అవమానించే వీళ్ళనెందుకిలా అడుక్కుంటావు? సాయంత్రం నాతో మా యింటికి రా. నా పాత జాకెట్లు, ఓణీలు కావల్సినన్ని వున్నాయి. తీసుకెళ్దూగాని" అంటూ అక్కడనుండి విసవిసా వచ్చేశాను.

"మధుబాలకి కోపం వచ్చిందర్రా!" వెనుకనించి అమ్మాయిలు అనుకుంటున్న మాటలు నాకు వినిపించకపోలేదు.

ఆ సాయంత్రం మామూలుగా త్రోబాల్ ఆడుకుంటున్నాం. ఆట చూస్తూ ఆక్కడ నిలబడింది గంగ. నిన్నటిలాగే పరిధిదాటి ఆవల పడిన బంతిని నిన్నటి అవమానం ఏమాత్రం మనసులో పెట్టుకోకుండా పరుగు పరుగున వెళ్ళి తీసుకొచ్చింది గంగ.

"నీకు బుద్ధిలేదూ..." అంటూ విసుక్కోబోయిన సరళని చేత్తోనే వారించేను.

పాపం గంగకీ కూడా మా లాగే ఆడుకోవాలనీ, మా లాగే ఉత్సాహంగా, ఆనందంగా ఉండాలని ఎంతో ఉబలాటంగా వుంటుంది కాబోలు. కానీ ఆ భగవంతుడు ఆశలు తీరే అవకాశాలు అందరికీ ఇవ్వడు. గంగకి అటువంటి అదృష్టంతో బాటు మనసు విప్పి చెప్పుకునే నోటిని, తనకి అన్యాయం జరిగితే ఎదురు తిరిగి పోట్లాడే శక్తినీ కూడా లేకుండా చేశాడు. మా వయసులోనే ఉన్న గంగ ఉత్సాహాన్ని ఎందుకు చంపాలి? అలా మా ఆటల్ని చూసైనా ఆనందించే ఆమె ఆనందాన్ని ఎందుకు నాశనం చెయ్యాలి? అలా చీదరించుకుని, కసిరి ఆమెని దూరంగా తరిమికొడితే మాకు ఒరిగిందేమిటి? అనిపించింది.

నా మనసులో వున్నదంతా సరళ వాళ్ళకి వివరించేను. నాకు ఎదురు చెప్పడం ఇష్టంలేనట్టు మౌనంగా అయిష్టంగానే ఊరుకున్నారంతా.

ఆ ఒక్కసారి కాక ఆ రోజు అలా నాలుగైదుసార్లు దూరంగా వెళ్ళిపోయిన బంతిని తెచ్చిచ్చింది గంగ. ఎవ్వరం ఏమీ అనలేదు. అంతమాత్రానికే ఎంతో పొంగిపోయింది గంగ. ఆమె ఆనందం అంతా ఇంతా కాదు. ఆ రోజు సాయంత్రం నాతో ఇంటికి తీసుకువెళ్ళి నా పాతలంగాలు, జాకెట్లు, వోణీలు ఇచ్చేను. గంగ మొహంలో వేయి దీపాల కాంతి. ఆమె కన్నుల్లో వెల్లివిరిసిన కృతజ్ఞత వెల కట్టలేనిది. నా మనసు ఆ రోజు ఏదో మంచి పని చేసిన తృప్తితో నిండిపోయింది.

* * *

క్రమంగా స్కూల్లో గంగతో నా పరిచయం అధికమై విడదీయరాని విచిత్రానుబంధంగా మారిపోయింది. గంగ తనకేం కావల్సొచ్చినా నన్నే అడిగేది. అందరి అమ్మాయిల దగ్గరా ఏదో బెదురుగా, భయంగా వుండే గంగ నాపట్ల అమితమైన అభిమానం చూపించేది. అదేం చిత్రమో ఆమె మూగసైగలు, వింత అరుపులు ఆమె మనసులోని భావాలని నాకే అర్థమయేవి. మిగతా వాళ్ళకి ఎంత గింజుకున్నా అర్థమయేవి కాదు. స్కూల్లో ఒక విధంగా నేనంటే వున్న పలుకుబడి వల్లనో, అభిమానంవలనో నేను అభిమానించే గంగని అల్లరిపెట్టడం తగ్గించేరు అమ్మాయిలు.

వారం రోజుల తరువాత తాయారు ఊరినుంచి వచ్చేసింది. మామూలుగా గంగ బదులు తాయారే క్లాసులకి మంచి నీళ్ళు పోయసాగింది. నేను క్వార్టర్లీ పరీక్షల హడావిడిలో వుండి గంగ సంగతి పట్టించుకోలేదు. ఆ రెండు రోజులూ గంగ

నాకు కన్పించలేదు. తాయారు వచ్చేసిందిగా! గంగ తను ముందు చేసే పనిలోకి పోయి వుంటుంది. అదే కన్పిస్తుందిలే ఎప్పుడో అనుకుని నా చదువులో నేను మునిగిపోయాను.

ఆ రోజు నేను స్కూల్ నుంచి వచ్చేసరికి మా ఇంటి గేటు దగ్గర దీనంగా నిలబడి వుంది గంగ. నన్ను చూడగానే లేని శక్తి తెచ్చుకున్నట్టు బలహీనంగా నవ్వింది.

"ఈ రెండు రోజులూ కన్పించలేదేం గంగా?" యధాలాపంగా అడుగుతూ గేటు తీసి లోపలికి రాబోయాను. గంగ ఒళ్ళు తూలి గేటును గట్టిగా పట్టుకుంది. నేనప్పుడు దాన్ని పరిశీలనగా చూశాను. గంగ చాలా నీరసంగా, తిండిలేని మనిషిలా కన్పించింది నాకు. "అరరె గంగా! ఏమిటిది? ఇలా వున్నావేమిటి?" అంటూ ఆమె చెయ్యి పట్టుకున్నాను. గంగకి జ్వరం కూడా వచ్చినట్టుంది. ఒళ్ళు వేడిగా కాలుతూంది. ఏదో సైగచేసి చెపుతోంది. నాకు అర్ధం కానట్టు అయోమయంగా చూశాను.

మనసులోది చెప్పుకోలేని తన అశక్తతకి, చెప్పుకుని ఉపశమనం పొందే అదృష్టానికి నోచుకోని తన దురదృష్టానికి రెండుచేతుల్లో మొహం దాచుకుని వెక్కి-వెక్కి ఏడ్చింది. నా హృదయం కదిలిపోయింది. అప్రయత్నంగా నా కళ్ళుకూడా చెమ్మగిల్లేయి. అంతలో యింటోనుండి ఆయమ్మ బయటకి వచ్చింది "ఏమిటిది మధుతల్లీ?" ఆశ్చర్యంగా చూస్తూ అడిగింది.

ఆయమ్మ చూడకుండా గబగబా కొంగుతో కళ్ళొత్తుకున్నాను. "ఆయమ్మా ముందు గంగని లోపలికి తీసుకువెళ్ళి కాఫీ, టిఫిన్ పెట్టు." అంటూ గబగబా లోపలికి వెళ్ళిపోయాను.

గంగ కాఫీ, టిఫిన్ చేసి కాస్త కుదుటపడ్డ తరువాత మెల్లగా ఆమెని అసలు విషయంలోకి దింపేను. ఆమె సైగలని అర్ధం చేసుకోడానికి నా సర్వశక్తులను కూడదీసుకుని ఓపికగా కూర్చున్నాను. ఆమె సైగలవల్ల నాకు అర్ధమయిన దేమిటంటే తాయారు ఆమెకి నీళ్ళుపోసే పని అప్పగించకముందు గంగకి ఒక తాత ఉండేవాడు. వాడు పోయిన తరువాత జాలిపడి తాయారు కొన్నాళ్ళు తనదగ్గర ఉంచుకుంది. తను ఊరెళుతూ నీళ్ళుమోసేపని గంగకి అప్పగించింది. తను ఊరునుండి వచ్చేసిన తరువాత గంగ స్కూలో అమ్మాయిల ఆదరణ సంపాదించేసరికి కాస్త కన్ను కుట్టినట్టయి తన పని తను తీసేసుకుని గంగని ఆదరించడం మానేసింది. రెండు రోజులు ఆమె ఎక్కడికీ పోకుండా ఆ ఇంటనే వున్నా ఆమెకి తిండి పెట్టడం మానేసింది. జ్వరంతో బాధపడ్డా కనీసం పలకరించడం కూడా మానేసింది. ఆ దిక్కుతోచని సమయంలో గంగకి నేను గుర్తొచ్చేనట. తనను ఆదుకునే దాన్ని నేను తప్ప ఇంకెవరూ లేరని అన్పించిందట. తనను అభిమానించే వ్యక్తి నేను తప్ప ఇంకెవరూలేరని, నేనే తనకుదిక్కని, నేను కూడా తరిమేస్తే చచ్చిపోవడం తప్ప వేరే గత్యంతరం లేదని కన్నీళ్ళతో నా పాదాల నభిషేకించింది.

నా వయసున్న గంగ అతి దీనంగా నా పాదాలు పట్టుకునే సరికి నా హృదయం


JOIN AT ONCE! GET THE BENEFITS QUICKLY!

**GOLDEN OPPORTUNITY**

NO AGE LIMIT! NO COLLEGE ATTENDANCE!

VERY LOW FEE-EFFICIENT POSTAL TUITION-BEST RESULTS
RECOGNISED BY & AFFILIATED WITH I.A.E., I.B.A.M., A.I.C.A. & COM. UNIVERSITY.

1. PROFESSIONAL COURSES:
M.B.A., M.B.M., A.M.I.B.A., ACCOUNTANCY, M.P.M., B.Ed, LLB (any degree holders are eligible.)
2. DEGREES ONE/TWO SITTINGS COURSES:
M.A., M.Com, B.A, B.Com, BSc. (Inter/P.U.C. Passed are allowed.)
3. MYSORE B.A., B.Com: M.A. M.Com, & ANDHRA B.A. B.Com (No Previous School or College Study required.)
4. COMMERCIAL ONE SITTING DIPLOMA DEGREE COURSES: INTER, D.Com, B.Com, B.Com (Hons), M.Com. (S.S.L.C., SSC, H.S.C, matric. P.U.C. Inter. Kerala Compartmental S.S.L.C. Engg - Diploma passed/failed are allowed)
5. ANDHRA/M.P/BIHAR/MADRAS: H.S.C. INTER, MATRIC E.S.L.C, S.S.L.C. (No Previous School Study required)
6. TECHNICAL/MEDICAL/SERVICE COMMISSION EXAMS: BOOK-KEEPING, HOMOEOPATHS, ALLOPATHS, D.Com, SERVICE COMMISSION, P.U.C and other Courses.

POPULAR & EFFICIENT EDUCATIONAL INSTITUTE IN THE WORLD!
GUARANTEE CERTIFICATE WILL BE ISSUED.
FOR FULL PARTICULARS (BOOK-LET) SEND Rs. 2/- by MONEY ORDER

**SRI MURUGAN TUTORIALS**
(Estd: 21-3-1952 Govt.Regd No: 3072)
H.O: RISHIVANDIAM: 606 205 TAMIL NADU
REGIONAL OFFICE: 41, ARCOT ROAD, MADRAS-24.
BRANCHES: MADRAS, CEYLON, MALAYSIA S. AFRICA, MAURITIUS, INDONESIA AND ANDAMANS.

ఆమె దయనీయ స్థితికి కరుణతో ద్రవించిపోయింది. చప్పున ఆమెని లేవనెత్తి కన్నీళ్ళు తుడిచేను. నీకేం ఫరవాలేదు గంగా అని ధైర్యం చెప్పేను. ఆ రాత్రి నేను చెప్పిన ధైర్యంతో, నేనిచ్చిన సాంత్వనంతో నిశ్చింతగా ఆదమరిచి పడుకుంది గంగ. ఆ మరునాడు ఉదయానికే బెంగా దిగులూ తీరిన గంగ మొహం చాలా నిర్మలంగా వుంది. జ్వరం కూడా వదిలింది. నేను మా ఆయమ్మతో గంగ పరిస్థితంతా వివరించి "మనింట్లో ఏదైనా పనికి పెట్టు ఆయమ్మా" అన్నాను.

"మనింట్లో పనేముందమ్మా? చెయ్యడానికి నాకే పనిలేదు. మీ నాన్నగారు కేంపులంటూ వారానికి ఆరు రోజులు పైవూళ్ళనే వుంటారు. ఎంత చేసినా నీ ఒక్కదానికే కదమ్మా చేయాలి. నీతో పెద్ద పనుండడానికి ఇదివరకులా నువ్వు పసిదానివికూడా కాదు." అంది ఆయమ్మ.

"సరేలే! ఎక్కడన్నా నాలుగిళ్ళలో పాచిపనికి పెట్టు. ఆ తరువాత ఆలోచించవచ్చు." అప్పటికి అది తోచడంతో అదే సూచించేను. సరేనంది ఆయమ్మ. ఆ మర్నాడే నాలుగిళ్ళలో పాచిపనికి కుదిర్చింది గంగని. మా ఇంటిదగ్గరే ఉండమంటే గంగ ఏమనుకుందో ఆయమ్మ ఇంట్లో ఒకప్రక్క ఉంటానంది. అలాగేనన్నాను. ఆ రోజు రాత్రి కేంప్‌నుండి వచ్చిన నాన్నగారికి విషయమంతా చెప్తే చాలా సంతోషించేరు. "మంచిపనికి నా అండదండ లెప్పుడూ వుంటాయమ్మా! గంగ విషయంలో నువ్వేం చేయదల్చుకున్నా నాకేం అభ్యంతరం వుండదు" అన్నారు.

నైన్త్‌క్లాస్ పూర్తయిపోయి టెన్త్‌క్లాస్‌లో కడుగుబెట్టేను. స్కూలు, పాఠాలు, కొత్త కొత్త స్నేహాలు, సినిమాలు, పరీక్షలు వీటితో మహా బిజీగా సాగిపోతున్న జీవితంలో గంగతో ముఖాముఖి మాట్లాడే సమయం అసలు లేకున్నా రోజుకొక్కసారి మాత్రం ఠంచనుగా కన్పించేది. నేనెంత బిజీగా వున్నా గంగ ఎప్పుడన్నా కనిపించకపోతే ఏదో వెలితిగా వుండేది. అలాంటి రోజుల్ని వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు.

టెన్త్ క్లాస్ పరీక్షలయిపోయాయి. ఆ రోజు స్కూలు యానివర్సరీ డే. రాత్రి వొంటిగంటవరకూ యేవేవో ప్రోగ్రామ్స్ అవీ జరిగేయి. నాన్నగారు వస్తారని ఎదురు చూశాను. ఎందుచేతనో రాలేదు. ఇక రారని సరళా, నేనూ రిక్షా కట్టించుకుని యింటికి బయలుదేరాం. ఆ రోజు ఏ ప్రోగ్రామ్‌లోనూ నేను పాల్గోలేదు. నా మనసు యెందుకో వెలితిగా నాకే అర్థంగాని దిగులుతో నిండిపోయివుంది. నా మనసు కారణం వెదకసాగింది.

హఠాత్తుగా గుర్తొచ్చింది నేనా రోజంతా గంగని చూడలేనని. నా బేలతనానికి నాలో నేనే నవ్వుకున్నాను. సరళ యింటి దగ్గర సరళ దిగిపోయింది. రిక్షా మా యింటిదగ్గర ఆగింది. గేటుకి జారబడి యెవరో కూర్చున్నారు. నేను గబగబా రిక్షాదిగి గేటుదగ్గరకి నడిచేను. పుచ్చపువ్వులాంటి వెన్నెల్లో ఆ కూర్చున్నదెవరో యిట్టే పోల్చుకోగలిగేను.

గంగ అవతారం చూచేసరికి అదిరిపోయాను. "గంగా ఏమిటిది? ఇక్కడెందుకున్నావు? ఇప్పుడసలెందుకొచ్చేవు?" ఆందోళనతో కంపిస్తూ గంగ జబ్బ పట్టుకుని కుదిపేస్తూ అడిగేను. గంగ నిర్నిమేషంగా నాకేసి చూసింది. అంతలోనే ఆమె కళ్ళు బేలగా మారిపోయి నదీప్రవాహాలయ్యేయి. తననుతనుకుదుటపరుచుకున్నట్టు కొంగుతో కళ్ళు గట్టిగా వత్తుకుని నవ్వడానికి ప్రయత్నిస్తూ చేతులు తిప్పి నాకర్థమయేలా సైగలుచేసింది.

తేలిగ్గా నిట్టూర్చేను నేను. ఆ రోజు నా మనస్థితి కూడా దాదాపు అలాగే ఉంది. అయితే ఆత్మస్థయిర్యం తక్కువైన గంగ నిలువరించుకోలేక అలా బయటపడిపోయింది. ఇంట్లోకి రమ్మని పిలిచినా గంగ రాకుండా అక్కడనుండే వెళ్ళిపోయింది.

* * *

టెన్త్ క్లాస్ పరీక్షా ఫలితాలు తెలిశాయి. నేను ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యాను. టౌన్‌లో కాలేజిలో జాయిన్ అయ్యాను. గంగలో ఆ రోజు రాత్రి నుండీ ఏదో మార్పు గమనిస్తూనే వున్నాను నేను. ఎంతో డీలాగా, ఉత్సాహమంతా తీసిపారేసినట్టుగా నిర్జీవంగా కన్పడసాగింది. నేను కాలేజీకి వెళుతున్నప్పుడు యెంతో బాధపడింది గంగ. చాలాసేపు ఏడ్చింది. నాకుకూడా యెంతో దిగులుగానే అన్పించింది.

కాలేజీ జీవితం చాలా వుల్లాసంగానే గడుస్తున్నా మధ్య మధ్య గంగ జ్ఞాపకాలు వెన్నాడి కలవరపెటసాగేవి. ఎలా వుందో గంగ అన్పించేది.


దసరాసెలవులకు యింటికి వెళ్ళేను. వెళ్ళగానే "గంగ ఎలావుంది ఆయమ్మా? నేనొచ్చేనని చెప్పి తీసుకురా!" అన్నాను.

"పోనీయమ్మా! ఆ నీతిమాలిన ముండంటే పడిచస్తావు. అటువంటి జాతి తక్కువ ముండలని అసలు చేరనీయకూడదు. అందుకే దాన్ని నా యింటినుండి తరిమేశాను" అంది ఆయమ్మ.

నివ్వెరపోయాను నేను. "తరిమేశావా? ఏమయింది ఆయమ్మా?"

ఆయమ్మ ఉరుములేని పిడుగులా చెప్పిన ఆ వార్తకి తుళ్ళిపడ్డాను. ఆయమ్మ కాదుకదా ఆ దేవుడే దిగివచ్చి చెప్పినా నమ్మలేని విషయమది! గంగ కాలు జారింది. ఫలితంగా గర్భవతైంది! ఆయమ్మ తరిమేసినట్టే అది పనికి కుదురుకున్న ఇళ్ళవాళ్ళందరూకూడా దాన్ని పనిలోనుండి తీసేశారు. అదిప్పుడెక్కడుందో తెలియదంది ఆయమ్మ.

నాకు గంగమీద కోపంగా లేదు. అది ఎక్కడుందో, ఎన్ని అవస్థలు పడుతుందోనని కలవరపెడుతుంది మనసు. దాన్ని చూడాలని, జరిగింది తెలుసుకోవాలని తపించిపోతున్నాను. అసలే నోరులేని వెఱ్ఱిముండ.



నెనలా కాలుగాలిన పిల్లిలా తిరుగుతూండగానే నేనొచ్చేనని ఎలా తెలిసిందో వచ్చింది గంగ. నేను ప్రాణం లేచొచ్చిన దానిలా "గంగా" అంటూ గబగబా దానికి ఎదురువెళ్ళేను. దాని చేతులు ఆర్తిగా పట్టుకున్న నాకు అనుకోకుండా కళ్ళలో నీరు తిరిగింది.

"గంగా! ఎవరు? ఎవరు దీనికి కారణం? ఏ దుర్మార్గుడు నీకింత అన్యాయం చేశాడు! చెప్పు గంగా చెప్పు" ఆవేశంగా అరిచేను నేను. చెప్పనని తలూపింది గంగ. ఎన్నో విధాలుగా అడిగాను. తనకి సరైన న్యాయం జరిపిస్తానని ఆశ పెటేను. ఎన్ని విధాలుగా అడిగినా గంగ చెప్పనని తలూపింది. చెప్పకపోతే నామీద ఒట్టే అని నేను ప్రమాణం చేసేలోపుగానే మళ్ళీ అడిగితే తనమీద ఒట్టేనని సైగ చేసింది గంగ. హతాశురాలినయ్యాను.

"పోనీ గంగా! నాతోపాటు పట్నం రా! నీకు అబార్షన్ చేయిస్తాను. నీ కీ పీడ పోతుంది. నువ్వు ఎక్కడైనా పరువుగా పని చేసుకోవచ్చు. ఇప్పటిలా కూలికి తట్టలు మోసే పని తప్పుతుంది" అన్నాను. తనకెంత మాత్రం ఇష్టంలేనట్టు తల అడ్డంగా ఊపింది గంగ. తనకి వినడమే అసహ్యమన్నట్టు ఏహ్యంగా చూసింది.

సెలవులన్నాళ్ళూ గంగతోనే గడిపేను నేను. దాని ఊహలన్నీ పుట్టబోయే పాపాయి చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి. చాలా సమయం తనలో తనే ఆలోచించుకుంటూ తీపి తీపి కలలుకంటూ పరధ్యానంగానే గడిపేది. తనలో తనే నవ్వుకునేది.

సెలవు అయిపోగానే నేను వెళ్ళిపోయాను. సంక్రాంతి సెలవులకి తిరిగొచ్చేటప్పుడు గంగ పాపాయి కోసం బుల్లి బుల్లి చొక్కాలు, చెడ్డీలు, స్వెటర్లు, టోపీల్లాంటివి కొనుక్కువచ్చేను. నేను ఊహించినట్టే పాపాయితో ఎదురు వచ్చింది గంగ. నేను తీసుకు వచ్చినవి చూసి పొంగిపోయింది. ఎంతో సంబరంగా అప్పటికప్పుడే వాడికవన్నీ వేసి మురిసిపోయింది. నేను గంగ చేతుల్లోని బిడ్డని అందుకుని ముద్దాడేను.

ఎంత చిత్రం! నేను ఆశ్రయమిచ్చిన అమాయకమైన గంగ, నా వయసున్న గంగ ఎంతలో ఎంత మారిపోయింది. మాతృత్వం ఆమెకెంత పెద్దరికాన్ని, హుందాతనాన్ని తెచ్చిపెట్టింది. ఆమెకి తనబిడ్డే లోకం. తనబిడ్డే సర్వస్వం గంగ కన్నుల్లో శాంతి. అంతులేని ఆనందం. ప్రపంచాన్ని జయించిన గర్వం, అన్ని


FOR A BETTER JOB
JOIN
CORRESPONDENCE COURSES
DIPLOMA & OTHER COURSES

- AIBM
- AMIBM
- C. A. (ENTRANCE)
- COMPANY SECRETARY (PREL)
- BUSINESS MANAGEMENT
- BUSINESS & INDST. MGT.
- HOTEL MANAGEMENT
- EXPORT MANAGEMENT
- PERSONNEL MANAGEMENT
- ADVERTISING & P.R.
- SALES MANAGEMENT
- MARKETING MANAGEMENT
- ACCOUNTANCY
- LL.B.
- M.Ed.
- TEACHER TRAINING
- LIBRARY MANAGEMENT
- APPLIED PSYCHOLOGY
- GIFTED CHILD EDUCATION
- JOURNALISM
- GOOD ENGLISH
- HOMOEOPATHY
- PRIVATE SECRETARY
- RAPID SHORTHAND
- PERSONALITY DEVELPMENT
- MEDICAL REPRESENTATIVE

Audio Visual -132


JOB GUIDANCE PROVIDED (FREE)
Few Scholarships are awarded to needy/bright students.
For details, send a self-addressed envelope to Director :
ACADEMY OF CAREERS GUIDANCE
4/177, Subhash Nagar, New Delhi-110027
Hony. Director S. K. KAPOOR, B.Sc., M.A., M. Ed., M. Phil., M.I.H., AMIBM



ఋణం
వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.
వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ ; 395126
SUPREME CORPORATION (BANKERS)
F-15 ',EVEREST" 7th Floor, Near Famous cine laboratory,
Tardeo Road, BOMBAY-400 034.
ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.



తెల్ల మచ్చల వైద్యం
వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగుల నుండి ప్రశంసలు అందినవి. ఇది ఇంత ప్రశంసలు పొందడానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారిపోవడం మొదలవుతుంది. మరియు శీఘ్రంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అవి ఎంత బాగా పోతున్నాయో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి వాడి చూడండి. ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.
ఈ వైద్యంకోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)

అనుభవించిన. దేనికీ కొరతలేని తృప్తి ఎన్నో కలగా ఫలగమై ఉన్నాయి తనంత అదృష్టవంతురాలు తనే. లోకంలోఉన్నది తనూ, తన బిడ్డే అన్నంత ఆనందంలో మునిగిపోయిన గంగని కళ్ళు తిప్పుకో లేనట్టు చూస్తూండిపోయాను. దాని మూగ జీవితానికి ఇదే నిజమైన అర్థం అన్పిం చింది నాకు. అసలు దాని నిండైన నవ్వుకి ఆ ధీమాకి, సంఘంపట్ల అది చూపించిన నిర్లక్ష్యానికి అర్థం నాకిప్పుడు తెల్సింది.

ఆ రోజు సరళ వచ్చింది. నేనప్పుడు గంగ బాబుని ఆడిస్తున్నాను. మాటల సందడితో అంది సరళ. 'ఈ బాబు అచ్చం నీలానే వున్నాడు మధూ! చిత్రంగాలేదూ?' నాకూ నిజమే నన్పించింది. సరళేకాదు ఒకరిద్దరు అలాగే అన్నారు.

"తల్లి గర్భవతిగా వున్నప్పుడు మన సులో యెవరిని స్మరిస్తే పుట్టబోయే బిడ్డకు ఆ పోలికలే వస్తాయట. గంగ కెప్పుడూ మధుబాలస్మరణేగా! అందుకే బిడ్డ అచ్చం మధుబాలలాగానే పుట్టేడు" అక్కడేవున్న ఆయమ్మ అంది.

అందరం నవ్వుకున్నాము. ఆయమ్మ వ్యాఖ్యానానికి గంగ చాలా సంతోషించి నట్టే కన్పడింది.

రెండు రోజుల తరువాత ఒక ఉదయం గంగ పిచ్చిదానిలా గుండెలు బాదు కుంటూ ఏడుస్తూ వచ్చింది. నేను కంగారు పడుతూ ఏమిటేమిటని ఆదుర్దాగా అడిగేను. అది వెక్కుతూ చెప్పిన వార్తకి నాకు గుండె ఆగినట్లయింది.

దానిబిడ్డ మాయమవడం నాకు చాలా ఆశ్చర్యంగా అన్పించింది. వాడికి నడ కైనా రాలేదు. వాడంతటవాడు నడుచుకుని వెళ్ళిపోయాడనడానికి. ఎవరో కావాలని మాయంచేసి ఉంటారు. దిక్కులేనిది, చీమకికూడా హాని చేయనిది దాని బిడ్డని ఎత్తుకెళ్ళే అవసరం ఎవరికి కలిగింది? ఎంత గింజుకున్నా అంతుపట్టలేదు నాకు.

పోలీసు రిపోర్ట్ఇస్తే ఎక్కడున్నా బిడ్డని తీసుకొచ్చి అప్పగిసారని. ధైర్యంగా ఉండమని దానికి నాకులేని ధైర్యాన్ని నూరిపోశాను. పోలీస్ రిపోర్ట్ ఇచ్చి వచ్చేను. సర్వశక్తులూ ఉడిగిపోయినట్టు నిర్జీవంగా మారిపోయిన దాన్ని చూస్తే అదే అఘాయిత్యం చేస్తుందోనన్పించింది. అందుకే బిడ్డ దొరికేవరకూ మా ఇంటి దగ్గరే ఉండిపొమ్మన్నాను.

దాని బాధ చూడలేక మళ్ళీ ఒకసారి పోలీస్ స్టేషన్‌లో కనుక్కుందామని దాన్ని వెంటబెట్టుకుని రిక్షాలో బయలు దేరాను. ట్రాఫిక్ బంద్ అయితే కాస్సేపు రిక్షా అక్కడ ఆగింది. ఉన్నట్టుండి గంగలో కదలిక ప్రారంభమైంది. నిర్జీవ ప్రతిమలా ఉండే గంగలో జీవం వచ్చి నటు తల తిప్పి గబగబ అటూ, ఇటూ చూసింది.

ఎవరో పసిపిల్లాడు గుక్కపట్టి ఏడుస్తు న్నాడు. గంగ ఒక్కుదుటున రిక్షాలో నుండి దూకి పరిగెట్టింది. సందేహంలేదు. అది గంగ కొడుకు ఏడుపే. నేను తేరు కుని లేచి రిక్షా దిగేసరికి గంగ అందనంత దూరం పారిపోయింది.

వెంటనే కెవ్వుమన్న గంగ ఆర్తనాదం వెనువెంటనే గడిబిడిగా, గోలగోలగా తయారయిన పెదగుంపు పోగవడం అంతా రెప్పపాటుకాలంలో జరిగిపోయింది.

నేను ఆందోళనగా ఆ గుంపు దగ్గరకి పరిగెట్టేను. ఎవరో అంటున్నారు. 'అదిగో ఆ ముష్టి వాళ్ళదగ్గర పిల్లాడికోసం ఆమె పరిగెట్టింది. ఆ పరిగెట్టడంలో యెదురుగా వస్తున్న కారుని చూసుకోకుండా కారు క్రింద పడింది పాపం. ఎవరో పిచ్చిదిలా గుంది" నేను వెంటనే ఆ ముష్టివాళ్ళవంక చూసేను. అప్రయత్నంగా కెవ్వు మన్నాను. నా తల గిరగిర తిరిగిపో సాగింది. కడుపులో దేవిపోతూంది. ఆ ముష్టివాళ్ళ చేతుల్లోవున్న గంగ కొడుకు. కళ్ళు పొడిచివేయబడ్డ కబోది. బాధకి కాబోలు గిజగిజలాడిపోతున్నాడు.


నేను గంగ కోసం గుంపును తప్పించు కుని చూశాను. రక్తం మడుగులో విల విలా తన్నుకుంటుంది గంగ. నా కాళ్ళ క్రింద భూమి కదలిపోతుంది కళ్ళ మీదకి మైకం కమ్ముకోసాగింది. నేను మొదలు నరికిన చెట్టులా కూలిపోయాను. తరువాత ఏమయిందో నాకు తెలీదు.

నాకు స్పృహ వచ్చేసరికి మా ఇంట్లో నా గదిలో నా మంచంమీద ఉన్నాను. పక్కగదిలో ఆయమ్మ. నాన్నగారూ అనుకుంటున్న మాటలు అప్రయత్నంగా నా చెవిలో పడ్డాయి

"మీరు చాలా తొందరపడ్డారేమో బాబు గారూ! అమ్మాయికి గంగంటే ఎంత ఇదో!"

"ఏం చేయమంటావు ఆయా? అందరూ ఆ పిల్లాడు మధు పోలికంటూంటే ఎక్కడ గుట్టు రట్టవుతుందోనని తొందరపడ్డాను. అయినా ఆ ముష్టివాళ్ళు ఆ పిల్లాడిని ఇక్కడే ఉంచుతారని. అలా కళ్ళు తీసేసారని ఊహించలేదు నేను." ఎంతో బాధగా అన్నారు నాన్నగారు.

నా గొంతు పొడారిపోయింది. ఊహిం చని ఈ నగ్నసత్యానికి నా హృదయఘోష వర్ణనాతీతమైంది. నా లో అందరి మీదా అసహ్యం పేరుకుపోతూంది. ఈబంధాలు, అనుబంధాలు అన్నీ వంచన, పచ్చిమోసం. గంగకోసం నా హృదయం ఆరాత్రి ఎంత పరితపించిందో చెప్పడానికి భాష చాలదు ●



డబ్బు కావాలా?
రూ. 11/-లు పెట్టుబడితో మా(చైను పద్ధతి) స్కీములో సభ్యులుగా చేరి మీ బంధుమిత్రులను చేర్పించడం ద్వారా ఇంట్లో కూర్చుని ప్రతిరోజూ మని యార్డర్ల ద్వారా రూ. 34,952/-లు పొందండి.
Sri Vigneswara Money Circulation
Govt Regd No-711.
Guindy, MADRAS-32.

చెవుడుకు చికిత్స
మీరు ఏ విధమైన చెవికి సంబంధించిన వ్యాధితోనైన బాధపడుతున్నట్లయితే మా ప్రత్యేకమైన మందును వాడండి. దాని వల్ల చెవినుండి చీము కారడం, పూర్తి చెవుడు మరియు చెవుకి సంబంధించి ఏ వ్యాధి అయినా తప్పక నయం అవు తుంది. మందు పని చేయనట్లు నిరూపిస్తే డబ్బు వాపసు చేయబడును. 1 సీసా ధర రు 18/- పూర్తి కోర్సు రు. 45/- పోస్టేజి అదనం,
R. N. GUPTA & Co (AJ)
P. o Lal Bigha (Gaya)

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.
అశోకా పెన్స్ & బాల్ పెన్నులు
REGD. No. 143646
అశోకా పాళీలు లాంగ్ లైఫ్ పాయింట్లతో తయారుచేయబడుచున్నవి.
అశోకా పెన్ వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)